
www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 22 మార్చి 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





మీడియా సెంటర్‌లో పరిశీలన

నెల్లూరు : 2024 సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా నగరంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను కలెక్టర్ ఎం హరి నారాయణన్ పరిశీలించారు. గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలోని డిఆర్‌డిఎ కార్యాలయం మిద్దెపై ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ సదారావు, ఇన్ఫర్మేషన్ ఇంజ నీర్ కిషోర్‌ను పలు వివరాలు అడిగి తెలుసుకుని తగిన ఆదేశాలు జారీ చేశారు. మీడియా సెంటర్లో ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు లేకుండా ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లు 24 గంటలు పనిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులపై వస్తున్న అడ్వర్‌టై జ్‌మెంట్లను ఎప్పటికప్పుడు రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు.నగరపాలక సంస్థలో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ సందర్శించి నగర కమిషనర్ వికాస్ మర్మత్‌కు సూచనలు చేశారు.



అసెంబ్లీ వైపు కొత్త ముఖాల చూపు..!

9 మంది అభ్యర్థులకు అవకాశం - వైసిపి, టిడిపి నుంచే..

రాజకీయాల్లో కొత్త అవకాశాల కోసం కొత్త ముఖాలు నిరంతరం శ్రమిస్తాయి. అనుకోకుండా అవకాశాలొచ్చి పడతాయి. జిల్లా రాజకీయ చరిత్రలో అసెంబ్లీ ఎన్నికల్లో కొత్త అభ్యర్థులు భారీగా రావడం ఇదే ప్రథమం. 2024 అసెంబ్లీ ఎన్నికలకు ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఏకంగా తొమ్మిది మంది కొత్త అభ్యర్థులు అదృష్టం పరీక్షించుకుంటున్నారు. గతంలో అనుభవం, ఆర్థిక బలం చూసి టికెట్ కేటాయించిన రాజకీయ పార్టీలు ఇప్పుడు అవకాశాలు, అవసరాలతో కొత్త అభ్యర్థులకు దక్కింది.

ఈ ఎన్నికల్లో ఏకంగా మహిళలకు టిడిపి ముగ్గురు కొత్త వారికి అవకాశం ఇచ్చింది. అసెంబ్లీ వైపు ఆశగా కొత్త ముఖాలు చూస్తున్నాయి. ఎవరు వెళతారో చూడాలి..


ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

2024 ఎన్నికల్లో కొత్త వారికి అవకాశాలు వెల్లువల్లా వచ్చిపడ్డాయి. టిడిపి, వైసిపిల నుంచి అవకాశం దక్కింది. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 అసెంబ్లీ స్థానాల్లో తొమ్మిది మంది కొత్తవారికి ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం వచ్చి టిడిపి ఏకంగా ముగ్గురు మహిళలకు కేటాయించింది. కోవూరు టిడిపి టికెట్‌ను వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ఇచ్చారు. నిన్న, మొన్నటి వరకు ఆమె రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితమైన ఆమెకు అనుకోని అవకాశం ఇచ్చింది. టిడిపి పెద్దలు ఆమె పోటీ చేయాలని పట్టుబట్టి టికెట్ ఇచ్చారు. గెలుస్తారా లేదా అనే విషయం పక్కన పెట్టినా పోటీకి సై అంటు ముందుకు పోతోంది. ఉదయగిరి నియోజకవర్గం నుంచి టిడిపి, వైసిపి ఇద్దరిని కొత్తవారికి అవకాశం కల్పించారు. టిడిపి నుంచి ఎన్ఆర్ఐ కాకర్ల సురేష్, వైసిపి నుంచి ప్రముఖ పారిశ్రామికవేత్త మేకపాటి రాజారెడ్డి రంగంలో దిగుతున్నారు. ఇద్దరు కూడా రాజకీయాలకు కొత్త, అవకాశాలు అందిరావడంతో పోటీకి సై అంటున్నారు. కందుకూరు నియోజకవర్గం నుంచి టిడిపి ఇంటూరి నాగేశ్వరరావుకు అవకాశం ఇచ్చింది. ప్రకాశం జిల్లా నుంచి నెల్లూరు కలిసి ఈ స్థానంలో ఆయనకు అవకాశం దక్కింది. కావలి నియోజకవర్గంలో టిడిపి కొత్త ఎంఎల్ఎ అభ్యర్థికి ఇచ్చింది. వ్యాపారవేత్త కావ్య కృష్ణారెడ్డికి రాజకీయాలు కొత్త కాకపోయినా ఎంఎల్ఎ సీటు మాత్రం కొత్తదే. నెల్లూరు నగరంలో వైసిపి అభ్యర్థి ఖలీల్ అహ్మద్ రాజకీయాలకు కొత్తకాకపోయినా అవకాశం కలిసొచ్చి ఎంఎల్ఎ టికెట్ దక్కింది. వెంకటగిరి రాజకీయ రంగంలో ఇద్దరు కొత్త అభ్యర్థులు వచ్చారు. వైసిపి నుంచి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి టికెట్ ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి కుమారుడైనా ఆయనకు గతంలో అవకాశం రాలేదు. ఇప్పుడు అక్కడ ఎంఎల్ఎ టిడిపికి వెళ్లడంతో విధిలేని పరిస్థితుల్లో ఆయనకు టికెట్ ఇచ్చారు. మాజీ ఎంఎల్ఎ కురుగొండ్ల రామకృష్ణ కుమార్తె లక్ష్మీప్రియకు టిడిపి అవకాశం కల్పించింది. సూళ్లూరుపేట నుంచి టిడిపి మాజీ ఎంపి నెలవల సుబ్రమణ్యం కుమార్తె విజయశ్రీకి కట్టబెట్టింది. ఇక్కడ సీనియర్లను పక్కన పెట్టి యువతకు అవకాశం పేరుతో ఇవ్వడం చర్చనీయాంశమైంది. రానున్న ఎన్నికల్లో తొమ్మిది మంది కొత్తవారు అసెంబ్లీ వైపు చూస్తున్నారు. ఎవరికి అవకాశం దక్కుతుందో చూడాలి.


కురుగొండ్ల సాయి లక్ష్మీ ప్రియ (వెంకటగిరి)


నెలవల విజయశ్రీ సూళ్లూరుపేట


వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి (కోవూరు)


కావ్య కృష్ణారెడ్డి (కావలి)


ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరు


కాకర్ల సురేష్ ఉదయగిరి


మేకపాటి రాజారెడ్డి ఉదయగిరి


ఖలీల్ అహ్మద్ నెల్లూరు సిటీ


నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి వెంకటగిరి

ర్యాలీలు, ప్రచారానికి అనుమతులు తప్పనిసరి : కలెక్టర్

నెల్లూరు :జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తమ ఎన్నికల ర్యాలీలు, సభలు, ప్రచారానికి తప్పనిసరిగా అనుమతులు తీసుకునేలా రిటర్నింగ్ అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ హరి నారాయణన్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయం నుంచి రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సి విజిల్, 1950 కాల్ సెంటర్ కు వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరిం చాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియ మావళి అమలులో ఉన్నందున ఎటువంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్త పడాలని, అన్ని బందాలు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.

పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట ఏర్పాట్లు

ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ఎం హరి నారాయణన్ పేర్కొ న్నారు. గురువారం నగర పరిధిలోని భక్తవత్సల నగర్ ప్రాంతంలోని కెఎన్ఆర్ మున్సిపల్ హైస్కూల్, నవాబుపేట బివిఎస్ బాలికల హై స్కూల్, స్టోన్ హౌస్ పేటలోని ఆర్ ఎస్ ఆర్ మున్సిపల్ హైస్కూల్లో పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. కలెక్టర్ వెంట నగర, రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు వికాస్ మర్మత్, మలోల, సెక్టోరల్ అధికారులు పి హరికష్ణ, రాజేష్ కుమార్ ఉన్నారు.



ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు

ప్రజాశక్తి -నెల్లూరు :ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరి నారాయణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురు వారం కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల నోడల్ అధికారులతో ఫిర్యాదులు,కోడ్ ఉల్లంఘన, శిక్షణ ,మాన్ పవర్, ఎంసిఎంసి, ఎన్నికల నిర్వహణ సంసిద్ధతపై సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు గాని, ప్రభుత్వ ఉద్యోగులు గాని ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి రాజకీయ పార్టీలతో ప్రచారంలో పాల్గొంటే ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసు కోవాలన్నారు.


డిఆర్ఓ లవన్న, నోడల్ అధికారులు సుడా విసి బాపిరెడ్డి, ఎస్పి సౌజన్య, సీఈవో కన్నమనాయుడు, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిపిఓ సుస్మిత, డీఈవో రామారావు పాల్గొన్నారు.



రత్నం అంత్యక్రియలు

ప్రజాశక్తి-నెల్లూరు: ప్రముఖ విద్యావేత్త కెవి రత్నం అంత్యక్రియలు గురువారం ముగిశాయి. బుధవారం మధ్యాహ్నం మృతి చెందిన ఆయన భౌతిక కాయానికి ఆయన కుటుంబ సభ్యులు, పూర్వ విద్యార్థులు, వివిధ విద్యా సంస్థల అధిపతులు పెద్ద సంఖ్యలో అంత్యక్రియలకు హాజరయ్యారు. ముత్తుకూరు గేట్ సమీపంలోని ఆయన అతిథి గృహం నుంచి ముత్తుకూరు మండలం, పిడతాపోలూరు వద్ద ఉన్న రత్నం గార్డెన్స్ వరకు తరలించారు. అక్కడ ఆయన పెద్ద కుమారుడు డాక్టర్ వేణుగోపాల్ శాస్త్రియుతంగా దహన సంస్కార కార్యక్రమం నిర్వహించారు. అంతిమ సంస్కారాల్లో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి పి.నారాయణ, టిడిఎ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, మాజీ ఎంఎల్ఎ కొమ్మి లక్ష్మీనారాయణ తదితరులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకు ముందు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సీనియర్ నేత చంద్ర రాజగోపాల్, మాదాల వెంకటేశ్వర్లు తదిరులు నివాళులర్పించారు.

నగరాభివృద్ధికి ప్రజా ఉద్యమాలు

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి- నెల్లూరు:ప్రతినిత్యం ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వాన్ని ప్రశ్నించే తత్వం కలిగిన సిపిఎం నగరాభివృద్ధి కోసం అనేక ప్రజా ఉద్యమాలు చేసిందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. గురువారం 53వ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి పర్యటన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మూలం రమేష్ మాట్లాడుతూ ప్రజల ఓట్లతో గెలుపొంది అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు, ప్రతిపక్ష హోదాలో ఉన్న పార్టీలు ప్రజా సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొట్టి తిరిగి మళ్లీ అధికారాన్ని చేజిక్కిం చుకొనేందుకు కుట్రపూరితంగా వ్యవహరి స్తుం ^న్నారు. కేంద్ర ప్రభుత్వ చర్యలను నిలవరించ చడంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి, ప్రతిపక్ష హోదాలో ఉన్న టిడిపి, మిత్ర పక్షం జనసేన పార్టీలు విఫలం చెందా యన్నారు. వరదలు సంభవించిన సమయంలో ఈ ప్రాంత వాసులు నష్టపోయిన ప్రతి సారి వారికి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందజేసే వరకు పార్టీ చేసిన ఉద్యమాలు, సాధించిన విజయాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. పెన్నానదికి రివిట్మెంట్ పనులు పూర్తి చేసి ప్రారంభించాలన్నా రు. టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేసి మౌలిక వసతులు కల్పించాలని అనేక రకాలుగా కార్యక్ర ^మాలు నిర్వహించామన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజల కోసం కార్మికుల కోసం ప్రజా సమస్యల కోసం నిత్యం పోరాటం చేస్తున్న వామపక్షాలు కాంగ్రెస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థిని ఆదరించాలని కోరారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, జి.నాగేశ్వరరావు, నరసింహా, రమణ, వేణు, నక్కా వెంకటేశ్వర్లు, బయ్యన్న, సునీల్, రవి, స్థానిక శాఖ సభ్యులు పాల్గొన్నారు.


53వ డివిజన్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం నాయకులు

నేడు చంద్రబాబు రాక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నేడు జిల్లాకు రానున్నారు. మధ్యాహ్నం 1 గంటకు హైదరాబాద్‌లోని ఆయన నివాసం నుంచి బేగంపేట విమానాశ్రయానికి వస్తారు. అక్కడ నుంచి హెలికాప్టర్‌లో బయల్దేరి 3.15 గంటలకు రాపూరు మండలం గోనుపల్లికి చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గాన 3.35 గంటలకు పెంచలకోన గ్రామానికి చేరుకుంటారు. 4.05 గంటల వరకు పెనుసుల లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని సందర్శిస్తారు. 4.40 గంటలకు గోనుపల్లి చేరుకొని అక్కడ నుంచి హెలికాప్టర్‌లో ఉండవల్లిలోని ఆయన నివాసం వద్దకు చేరుకుంటారు. చంద్రబాబు రాకతో ఆపార్టీ నేలు భారీ ఏర్పాట్లు చేశారు. కేవలం దైవ కార్యక్రమానికి రావడంతో హంగమా లేకుండా చూడాలని చూస్తున్నారు.

'కాకాణి'అక్రమ మైనింగ్ అధికారులకు పట్టదా..

టిడిపి నేత సోమిరెడ్డి


ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :కాకాణి గోవర్ధన్‌రెడ్డి అక్రమ మైనింగ్ విషయంలో సాక్ష్యాలతో బయటపెట్టినా అధికారులకు పట్టడంలేదని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వరదాపురం, మరుపూరు, మొగళ్లూరు, విరువూరులో జరుగుతున్న అక్రమ మైనింగ్ విషయంలో నేటికి ఎలాంటి చర్యలు లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ నేతలతో కుమ్మక్కైన అధికారులు ఎన్నికల ప్రక్రియను సజావుగా నడిపిస్తారనే నమ్మకం కూడా లేదని, కలెక్టర్, ఎస్పీలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం రాబోతోందని, . ప్రత్యేక బృందంతో విచారణ జరిపిస్తామన్నారు. అక్రమ మైనింగ్‌లో భాగస్వాములైన ఏ ఒక్కరూ తప్పించుకోలేరన్నారు. వేల కోట్ల విలువైన క్వార్ట్జ్, ఇసుక, గ్రావెల్ దోపిడీ జరుగుతోందని, ప్రజల సొత్తును ఇష్టారాజ్యంగా దోచేస్తున్న మంత్రి కాకాణి, వైసీపీ ప్రజాప్రతినిధులతో కలెక్టర్, ఎస్పి మంత్రి, రెవెన్యూ, మైనింగ్ అధికారులు, పోలీసులు కుమ్మక్కు కావడం సిగ్గుచేటన్నారు. అక్రమ మైనింగ్‌కు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సొంత మండలమైన పొదలకూరు అడ్డాగా మారిందని, . విరువూరు ఇసుక రీచ్, వరదాపురం మైన్, మరుపూరుతో పాటు మొగళ్లూరు రెవెన్యూ భూముల్లో మైనింగ్ ద్వారా వేల కోట్లు దోచేశారన్నారు. రాపూరు, సైదాపురం, గూడూరు రూరల్, పొదల కూరు మండలాల్లో పట్టపగలే ప్రజల సొత్తును దోచేస్తుంటే పట్టించు కోని కలెక్టర్ నిన్న చర్యలు తీసుకుంటున్నామంటూ ఒక మెసేజ్ ఇచ్చారు. తీసుకున్న చర్యలు శూన్యమన్నారు. వరదాపురంలో రూ.500 కోట్లు, మరుపూరులో రూ.400 కోట్లు, మొగళ్లూరులో రూ.500 కోట్ల విలువైన క్వార్ట్జ్, విరువూరులో రూ.300 కోట్ల విలువైన ఇసుక దోచుకున్నారన్నారు.


మాట్లాడుతున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మండలం , మాచవరం గ్రామం నుంచి టిడిపిలో పలువురు చేరారు. కందుకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. నాగేశ్వరరావు వారందరికీ పార్టీలోకి ఆత్మీయ స్వాగతం పలికారు. చదలవాడ నరేష్, సేలం విశ్వేశ్వరరావు, తేలప్రోలు శ్రీకాంత్, జింకా శ్రీకాంత్ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, యువకులు టిడిపిలో చేరారు. గ్రామ పార్టీ అధ్యక్షులు సాదినేని మాల్యాద్రి, చదలవాడ వెంకటేశ్వర్లు, దండే తిరుమల నాయుడు, బ్రహ్మయ్య, కోటి, బోలిగర్ల సురేష్, తేలప్రోలు ఎలమంద, గ్రామ పార్టీ నాయకులు, జనసేన నాయకులు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెళ్ల వెంకట సుబ్బారావు ఉన్నారు.

కందుకూరు పట్టణంలోని బ్యాంకు బజార్లో స్థిరపడ్డ పచ్చవకు చెందిన పలు ఆర్యవైశ్య కుటుంబాలు టిడిపిలో చేరాయి. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ఆర్యవైశ్య నాయకులు కొత్తూరి వెంకట సుధాకర్, కోట కిషోర్, కె వెంకటేశ్వర్లు, పబ్బిశెట్టి వరదరాజులు ఉన్నారు.



నక్కల శ్రీను మృతి తీరనిలోటు

ప్రజాశక్తి-గుడ్లూరు : మండలంలోని చేవూరు ఎంపిటిసి, మాజీ సర్పంచి నక్కలు శ్రీనివాసులు(59) మృతి తీరని లోటు అని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి, ఎంపి బీద మస్తాన్ రావు తెలిపారు. గుండె ఆపరేషన్ కోసం చెన్నైలోనే వైద్యశాలలో చేరిన నక్కల శ్రీనివాసులు బుధవారం రాత్రి మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు, సన్నిహితులు తెలిపారు. ఆయన భౌతికకాయాన్ని చేవూరు తరలించారు. ఈ నేపథ్యంలో గురువారం చేవూరు చేరుకున్న ఎంపి బీద మస్తాన్‌రావు, ఎంఎ ల్ఎలు మానుగుంట మహీధర్‌రెడ్డి, బుర్రా మధుసూదన్ యాదవ్ తదితరులు నక్కల శ్రీను భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చేవూరు గ్రామస్తులకు నక్కల శీను ఎనలేని సేవలందించారని కొనియాడారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.



పర్యావరణ పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి-నెల్లూరు :పర్యావరణ పరిరక్షణకు అదాని కృష్ణపట్నం పోర్టు కృషి చేస్తుందని అదాని కృష్ణపట్నం పోర్టు సిఒఒ రాజన్‌బాబు పేర్కొన్నారు. గురువారం అంతర్జాతీయ అడవుల దినోత్సవం సందర్భంగా అదాని కష్ణపట్నం పోర్టులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కను నాటారు. ఆయన మాట్లాడుతూ అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు కృష్ణపట్నం పోర్టు గ్రీన్ పోర్టుగా రూపు దిద్దికొనేందుకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. పోర్టులో ఇప్పటికే 16 వేల మొక్కలు నాటనట్టు తెలిపారు. ఈ ఒక్కరోజు 4,000 అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, ఈహెచ్ఎస్ హెడ్ వేణుగోపాల్ రెడ్డి, వివిధ విభాగాలు హెచ్ఓడీలు, ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు



మంత్రి 'కాకాణి' ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి -పొదలకూరు : రాష్ట్రంలో త్వరలో జరిగే ఎన్నికల్లో వైసిపి విజయం ఖాయమని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మం డలంలోని సూరాయపాలెం, ఎర్రబల్లి, విరువూరు గ్రామాల్లో గురువారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చారని పేర్కొన్నారు. సర్వేపల్లి లో టిడిపి తరపున పోటీ చేయడానికి అభ్యర్థి దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇందుకు కారణం టిడిపి అభ్యర్థి ఓడిపోతారని స్పష్టమైన సంకేతాలు ఉండబట్టే, ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాత్రం టికెట్ నాదే, నాదే అని చెప్పుకుంటున్నారని, అయితే ఆయనకు మాత్రం చంద్రబాబు టిక్కెట్ ను కన్ఫర్మ్ చేయలేదన్నారు. నిన్నటి వరకు సోమిరెడ్డిని ప్రజలు వదిలేసారని.. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ కూడా సోమిరెడ్డిని వదిలేసిందన్నారు. గ్రామానికి విచ్చేసిన కాకాణి కి గ్రామస్తులు భారీ ర్యాలీతో ఘనంగా స్వాగతం పలికారు. పొదల కూరు జడ్పిటిసి తెనాలి నిర్మలమ్మ, జి. గోపాల్ రెడ్డి, బి. సురేష్ కుమార్ రెడ్డి డల ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు మల్లారెడ్డి ,భారతమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

టిడిపి ఇంటింటి ప్రచారం


ఇంటింటి ప్రచారంలో ఇంటూరి సౌజన్య

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావును గెలిపించాలంటూ ఆయన సతీమణి సౌజన్య గురువారం సాయంత్రం గవర్నమెంట్ హాస్పిటల్ వెనుక వైపు ప్రాంతంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంచారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పాకల మల్లికార్జున, పట్టణ మహిళా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, పట్టణ మహిళా కమిటీ సభ్యులు, వార్డు మహిళలు నాదెండ్ల మమత, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, గుండవరపు నరశిహరావు, సంగా పాండు రంగారావు, నాదెండ్ల మధు, అద్దంకి సుబ్బారావు, పతకమూరి వరప్రసాద్, ముక్కాల మహేష్, మాచ^వరం ఓంకారం, నాదెండ్ల శ్రీను, రంగస్వామి, పల్లెపు వెంకటేష్, గుమ్మ శివ, స్వర్ణ తిరుమల రావు అద్దంకి మాల్యాద్రి ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.


రాజేష్ ఇంటింటి ప్రచారం

కందుకూరు పట్టణంలోని సుల్తాన్ మొహిద్దీన్ నగర్ లో గురువారం టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ అధ్వర్యంలో 'మీ ఇంటికి మీ రాజేష్"కార్యక్రమం 2వ రోజు నిర్వహించారు. ఆయన ప్రతి ఇంటికి తిరుగుతూ తనను ఆదరించాలని ఎల్లపుడూ మీకు అందు బాటులో ఉంటానని అన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు,రాజేష్ ఉన్నారు.

'పోతుల'తో 'ఇంటూరి' భేటి

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు మాజీ ఎంఎల్ఎ పోతుల రామారావుని కందుకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలు సమీపంలోని చెరువు కొమ్ముపాలెం వద్దనున్న గ్రానైట్ ఫ్యాక్టరీ ఆవరణంలో రామారావును కలిసి మద్దతు కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన రామారావు ఎన్నికల విషయంలో తీసుకోవాల్సి జాగ్రత్తలు చెప్పడంతో పాటు పలు సూచనలు చేశారు. ఈనెల 24వ తేదీన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కందుకూరు వస్తున్న సందర్భంగా ఆరోజు జరిగే నియోజకవర్గ పార్టీ ఆత్మీయ సమావేశానికి హాజరు కావాలని రామారావుని నాగేశ్వరరావు ఆహ్వానించారు.


పోతుల రామారావుతో ఇంటూరి నాగేశ్వరరావు భేటి

పోలింగ్ కేంద్రాల్లో మెరుగైన వసతులు

ప్రజాశక్తి నెల్లూరు :పోలింగ్ కేంద్రాల్లో మెరుగైన వసతులు కల్పించనున్నట్లు నెల్లూరు సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ తెలిపారు. సిటీ నియోజకవర్గం - 117 పరిధిలోని పోలింగ్ కేంద్రాలను గురువారం తనిఖీ చేశారు. స్థానిక ముంగమూరు వారి వీధి, గాంధీ నగర్ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సౌకర్యాలను మరోసారి తనిఖీ చేయాలని ఇంజనీరింగు, ఎన్నికల అధికారులకు సూచించారు. పాఠశాలలకు సంభందించిన పోలింగ్ కేంద్రాల పేరు బోర్డులు, పోలింగ్ కేంద్రం క్రమ సంఖ్య, ఓటర్లకు బహిరంగంగా కనిపించేలా గోడలపై పెయింటింగ్ చేసి సిద్ధం చేయాలని ఆదేశించారు.

పటిష్టంగా ఎన్నికల నియమావళి అమలు

ప్రజాశక్తి -వెంకటాచలం : ఎలక్షన్ కమిషన్ గైడ్ లైన్స్‌కు అనుగుణంగా జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల ప్రకారం ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించేందుకు సర్వేపల్లి నియోజకవర్గంలో అన్ని చర్యలు చేపట్టామని నియోజకవర్గ రిటర్నింగ్ అధి కారి చిన్న ఓబులేసు తెలిపారు. వెంకటాచలం తహసీల్దార్ కార్యాల యంలో గురువారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోస్టల్ బ్యాలెట్ ను ఫెసిలిటేషన్ సెంటర్ లో మాత్రమే వినియోగించాలని తెలిపారు. అభ్యర్థు లకు అవసరం అయిన వెహికల్, మైక్ తదితర అన్నీ అనుమతులను సువిధ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో మంజూరు చేయనున్నట్లు తెలిపారు.

ఆత్మీయ సమావేశంలో 'ఇంటూరి'

ప్రజాశక్తి - లింగసముద్రం :లింగసముద్రం పంచాయతీలోని జంగారెడ్డిపాలెంలో జనసేన కార్యకర్తలు, కాపులు ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యరిథ ఇంటూరి నాగేశ్వరరావు గురువారం హాజరయ్యారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం వచ్చాక అందరికీ తగిన స్థాయిలో గుర్తింపు ఉంటుందన్నారు. మూడు పార్టీల కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి విజయానికి కృషి చేయాలని కోరారు.


మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

సెల్ ఫోన్ దొంగలు అరెస్ట్

ప్రజాశక్తి-కావలి

ఈ నెల 16 వ తేదీ రాత్రి కావలి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతారం బాలకృష్ణ అనే వ్యక్తికి చెందిన మొబైల్ షాప్ లో 26 సెల్ ఫోన్లు చోరీ గురైన విషయం విధితమే. దొంగలించుకు పోయిన వారిలో ముగ్గురిని నిందితులను ఒకటో పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి గురువారం కోర్టులో హాజరు పెట్టినట్లు కావలి డిఎస్పి వెంకటరమణ తెలిపారు. గురువారం ఆయన తన ఛాంబర్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితుడు బాలకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్ టౌన్ సిఐ రాజేష్ అతని సిబ్బందితో సహా యనమల సూర్య తేజ, చిట్టేటి వినయ్ కుమార్, నాగేంద్ర శ్రీహరి అనే నిందితులను అరెస్ట్ చేశామన్నారు.నాగరాజు, మిర్యాల అనే ఇద్దరు నిందితులు పరారీ లో ఉన్నారని తెలిపారు. వారినుంచి17 సెల్ఫోన్లు,2 బ్లూ టూత్ స్పీకర్లు,360 డిగ్రీ హోమ్ సెక్యూరిటీ కెమెరా 1, ఒక బొలెరో ట్రక్,15 లీటర్ల ఆయిల్ టిన్నులు, 332 పామ్ ఆయిల్ పాకెట్లు, సుమారు 2లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.పలు దొంగతనాలకు కారకులైన నేరగాళ్లను రెండ్రోజుల్లోపే అరెస్ట్ చేసిన ఒకటో పట్టణ పోలీసులను అభినందించారు.



మాట్లాడుతున్న డిఎస్పి

మేనేజర్ అరెస్టు

ప్రజాశక్తి-కావలి

కావలి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 2019-20 సంవత్సరాలలో జరిగిన 3 ఇళ్లలో జరిగిన చోరీలలో దొంగతనానికి గురైన బంగారు నగలను అక్రమంగా అమ్మి, నేరస్తులకు సహకరించిన నెల్లూరు " అట్టిక గోల్డ్, మేనేజర్ సల్మాన్ ఖాన్ ను కావలి ఒకటో పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి, కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు డి.ఎస్.పి. వెంకటరమణ తెలిపారు. గురువారం డిఎస్పి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కావలి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో దాడి వెంకటరావుకు, కందుకూరు వెంకట తిరుమల నాగరాజు, కొప్పోలు రవి బాబుల ఇళ్లలో దొంగతనాలు జరిగాయన్నారు. ఈ కేసుల్లో నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపారన్నారు. నిందితులు చోరీ చేసిన బంగారాన్ని నాయుడుపేట "ముతూట్ ఫైనాన్స్" తాకట్టు పెట్టారు. ఇటీవల వారు నెల్లూరు అట్టిక గోల్డ్ సంస్థ. మేనేజర్ సల్మాన్ ఖాన్ ద్వారా తాము కుదువపెట్టిన దొంగ సొత్తును రూ.9,50,000కట్టి, విడిపించి, దాన్ని అక్రమంగా అమ్మి, నేరస్థులకు రూ.5,69,000. లను చేర్చాడు. నేరస్థులు దాచుకున్న చోరీ సొత్తును గురించి తెలిసి, పోలీసులకు సమాచారం ఇవ్వకుండా వారితో కుమ్మక్కై, పోలీసులను తప్పుదారి పట్టించిన మేనేజర్ పై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అట్టిక గోల్డ్ కంపెనీ బెంగళూరు మేనేజింగ్ డైరెక్టర్‌పై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.సమావేశంలో ఒకటో పట్టణ సి. ఐ. రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఎస్పి వెంకటరమణ

సంక్షేమ పథకాలను కొనసాగిస్తాం

ప్రజాశక్తి మర్రిపాడు

మండలం చిన్నమాచనూరు పంచాయతీ పరిధిలోని కదిరినేనిపల్లి, నెర్ధనంపాడు, పోలిరెడ్డిపల్లి, చిన్నమాచనూరు గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి విజయీభవయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసా గాలంటే రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగనన్న ఎంతో అవసరమ న్నారు. గత ప్రభుత్వాల హయాంలో దశాబ్దాల తరబడి అభివృద్ధికి నోచుకొని గ్రామాలు నేడు జగనన్న పాలనలో ఎన్నడూ ఊహించని విధంగా అభివృద్ధి జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో కన్వీనర్ సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, స్థానిక సర్పంచ్ కటకం నరసింహారావు, మాధవ రెడ్డి, ఒంగోలు శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ

ఘనంగా అప్పారి వెంకటస్వామి వర్ధంతి

ప్రజాశక్తి-ఉదయగిరి

ఐక్య ఉపాధ్యాయ సంఘం వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి వర్ధంతినీ మండలంలోని యుటిఎఫ్ నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ యూనియన్ కోసం 14 సంవత్సరాల సర్వీసును వదులుకొని 25సంవత్సరాలు ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించి వారి జీవితమంతా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాటుపడిన విధానాన్ని కొనియాడారు. పలువురు ఉపాధ్యా యులు ఘనంగా నివాళులర్పించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎడమ తిరుపతయ్య, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు నాయబ్, రిటైర్డ్ ఉపాధ్యాయులు దస్తగిరి అహ్మద్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనీఫ్, ఫణి రాజు షబ్బీర్, ఖాదర్ బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హామీలను నెరవేరుస్తాం

ప్రజాశక్తి-దగదర్తి: టిడిపి గెలిపిస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపి చూపిస్తామని టిడిపి పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కావలి టిడిపి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి కావ్య కష్ణారెడ్డి దగదర్తి మండలం ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రమైన దగదర్తిలోనే కరెంట్ ఆఫీస్ నుంచి పాతూరు వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నవారు అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. టిడిపిని గెలిపిస్తే మేనిఫెస్టో ప్రకారం ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు రాష్ట్రంలో అభివృద్ధికి సంబంధించిన ఒక పని కూడా చేయలేదన్నారు టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జిల్లాలో రాజకీయాలతో సంబంధం లేకుండా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు.కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నాయకులు పమిడి రవికుమార్ చౌదరి, సుబ్బానాయుడు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కావ్యకృష్ణారెడ్డి, వేమిరెడ్డి

అమరా విజయలక్ష్మికి సన్మానం

ప్రజాశక్తి-కావలి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని.గురువారం వాసవి వనిత లెజెండ్స్ అధ్యక్షురాలు ఇన్నమూరి హేమలత, వాసవి వనిత లెజెండ్స్ జోనల్ చైర్మన్ అనుమాల శెట్టి కామాక్షిల ఆధ్వర్యంలో అమరా విజయలక్ష్మిని ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంలో అమరా విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర డైరెక్టర్ గా పదవి ఇప్పించినందుకు శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఆర్యవైశ్యకార్పొరేషన్ నుంచి పేద వైశ్యులకు చేయదిగిన సహాయ సహకారాలు కచ్చితంగా అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జోనల్ చైర్మన్ అనుమాల శెట్టి కామాక్షి. వాసవి వనిత లెజెండ్స్ అధ్యక్షురాలు ఎన్నమూరి హేమలత, వాసవి వనిత లెజెండ్స్ ట్రెజరర్ మట్టా రజిని, గీతాదేవి బొగ్గవరపు శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



సన్మానం చేస్తున్న దృశ్యం

అభివృద్ధికి సహకారం అందించండి



మాట్లాడుతున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన

రానున్న ప్రభుత్వంలో ఆత్మకూరు నియోజకవర్గాన్ని ఎన్నో విధాలుగా అభివృద్ధి చేసే ప్రణాళికలను సిద్ధం చేసుకుని ఉన్నామని,దానికి మీరంత దరూ తప్పక సహకరించాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని ఓ ప్రయివేట్ కళ్యాణ మండపంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాథ్ తో కలసి పట్టణంలోని ఆర్యవైశ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ మూడు జాతీయ రహదారులు, రెండు పోర్టులు ఆత్మకూరు నియోజకవర్గానికి అనుసంధానం కావడంతో రానున్న రోజుల్లో అభివృద్ధి మరింత వేగవంతమవతుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఒక్కొ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకుని అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని, ప్రభుత్వ సహకారానికి తోడు ప్రయివేట్ భాగస్వామ్యంతో వీటన్నింటిని పూర్తి చేస్తామన్నారు. అనంతరం వైసిపిలో చేరిన పలువురికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ , వైసీపీ పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనందరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి, ఐవి రమణా రెడ్డి, డాక్టర్ ప్రణీత్, నోటి వినయ్ కుమార్ రెడ్డి, ఆర్యవైశ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వివాహేతర సంబంధమే హత్యకు కారణం

ప్రజాశక్తి-కోవూరు

వివాహేతర సంబంధం, ఆపై మద్యం మత్తు కారణంగా ఓ కుటుంబం తీరని విషాదానికి గురైందని, ఈ కారణంగా ఇద్దరు చిన్నారులు అనాథలయ్యారని రూరల్ డిఎస్పి వీరాంజనేయరెడ్డి తెలిపారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని బండారుమాణ్యం ప్రాంతానికి చెందిన పాకనాటి అయ్యప్ప, దుర్గ దంపతులు ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తున్నారు. అయ్యప్ప ట్రక్ ఆటో నడుపుకుని కుటుంబ పోషణలో ఉన్నారు. ఇటీవల కాలంలో అయ్యప్ప వేరే స్త్రీతో ఫోన్లో మాట్లాడడం, ఈ విషయంలో భార్యాభర్తలకు గొడవలు జరుగుతూ ఉండేవి. ఈ నేపథ్యంలో 18.01.24 రాత్రి 10 గంటల ప్రాంతంలో అయ్యప్ప దుర్గల మధ్య వివాహేతర సంబంధం విషయమై ఒకరినొకరు గొడవ పెట్టుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో అయ్యప్ప మద్యం మత్తులో ఉండడంతో దుర్గ వంట గదిలోని రోకలితో భర్త అయ్యప్ప తలమీద విచక్షణారహితంగా కొట్టడంతో తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే చనిపోయాడన్నారు. ఈ మేరకు ఎస్పి తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి సూచనలతో కోవూరు సిఐ టీవీ శ్రీనివాసరావు, ట్రైనీ డీఎస్పీ ఎం. హేమలత, కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ ఆధ్వర్యంలో ముద్దాయిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశామన్నారు. ఇందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. సమాజంలో ఓ వైపు మద్యం, మరోవైపు వివాహేతర సంబంధాల కారణంగానే అనేక కాపురాలు కూలి పోతున్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని భర్తలు ఇటువంటి అనాగరిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. తెలికపాటి ఇటువంటి కారణాల మూలంగా కుటుంబాలు చిన్నాభిన్నమై బిడ్డలు కూడా అనాథలయ్యే పరిస్థితి వస్తుందని, ఇది ఒక గుణపాఠంగా ప్రజలు భావించాలన్నారు. ఇటువంటి అనాగరిక కార్యక్రమాలపై గ్రామాల్లో సచివాలయ సిబ్బందితో గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ట్రైనీ డిఎస్పి హేమలత, కోవూరు సిఐ టీవీ శ్రీనివాసరావు, కోవూరు ఎస్ఐ రంగనాథ్‌గౌడ్, తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న రూరల్ డిఎస్పి

మృతురాలి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-కోవూరు: మండలంలోని లేగుంటపాడు గ్రామానికి చెందిన వైసీపీ నేత, ఎంపీటీసీ సభ్యులు పి. శ్రీనివాసులురెడ్డి సతీమణి శ్రీలత ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులను గురువారం కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్రెడ్డి పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని శ్రీనివాసులురెడ్డిని ఓదార్చారు. ఆయన వెంట రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు డి.నిరంజన్‌బాబురెడ్డి, ఎఎంసి చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఇనమడుగు సర్పంచ్ ప్రమీలమ్మ, మండల సచివాలయాల కన్వీనర్ ప్రసాద్, ప్రసాద్‌రెడ్డి, జగన్నాథరావు, వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.



నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ

నేడు ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-జలదంకి: మండలంలోని జమ్మలపాలెం ఎస్ వి కళ్యాణ మండపంలో నేడు నెల్లూరు ఎంపి అభ్యర్థి వేణుంభాకం విజయసాయిరెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు ఉదయగిరి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డిలతో జలదంకి మండలంలో ఆత్మీయ సమావేశం జరుగుతుందని వైసిపి నాయకులు పేర్కొన్నారు. అనంతరం జమ్మలపాలెం నుంచి బ్రాహ్మణ క్రాక వరకు యువకులతో, పార్టీ నాయకులతో ,అభిమానులతో కార్యకర్తలతో బైక్ ర్యాలీ నిర్వహిస్తామని, అనంతరం అక్కడ భారీ బహిరంగ సభ ఉంటుందని వైసిపి మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండా రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. జలదంకి మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండా రెడ్డి, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి మదన్మోహన్ రెడ్డి, శివ లీలమ్మ, తిప్పారెడ్డి ఇందిరమ్మ, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఐసిపి నాయకులు

పోషణ పక్వాడపై అవగాన

ప్రజాశక్తి-కావలిరూరల్: మండల పరిధిలోని పెద్ద పట్టపుపాలెంలో గురువారం ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఎం.కృపమ్మ ఆధ్వర్యంలో పోషణ పక్వాడపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శుభ్రమైన ఆహారం వల్ల కలిగే ప్రయోజనాలు, గర్భిణులకు, బాలింతలు ఎలాంటి ఆహారం తీసుకోవాలనే విషయాలపై ఆమె వివరించారు. గర్భిణులు, బాలింతలు విధిగా ఆకుకూరలు తీసుకోవాలని సూచించారు. రోజూ ఒక వేరుశనగ ముద్ద తినాలని తెలిపారు. అదేవిధంగా గర్భిణులు రోజూ ఒక ఐరన్ మాత్ర వేసుకోవాలన్నారు.కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానో పాధ్యాయిని శ్రీవత్సల, ఉపాధ్యాయులు సాయి, పద్మ, అంగన్వాడీ కార్యకర్తలు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న సూపర్‌వైజర్ ప్రమీల

చిరుధాన్యాల వాడకంతో ఉపయోగం

ప్రజాశక్తి-కోవూరు

అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రమీల తెలిపారు. కోవూరు మండలం, ఇనమడుగు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు గ్రామాల్లో లభించే ఆకుకూరలు, పండ్లు, గుడ్లు ఎక్కువగా తీసుకోవాలన్నారు. అదేవిధంగా చిరుధాన్యాలపై కూడా వారు అవగాహన చేసుకుని వాటిని తినడం వలన పౌష్టికాహార పాళ్లు పెరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా తక్కువ ఖర్చుతో తయారయ్యే పౌష్టికాహార డిష్ణేను కేంద్రంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు హెప్సీబా. అంగన్వాడీ కార్యకర్తలు నిర్మల, విజయ్, మంజుల, మల్లీశ్వరి, ఆయాలు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారం కోసం కృషి

ప్రజాశక్తి-కావలి: కావలి నియోజకవర్గంలో జై భారత్ నేషనల్ పార్టీ కావలి నియోజకవర్గం ఎంఎల్ఎ అభ్యర్థి నరేంద్ర ముప్పాసాని ఆధ్వర్యంలో కావలి మున్సిపాల్టీ పెంకు ఫ్యాక్టరీ వార్డు-36 కావలి చెరువు పక్కనే ఉన్న శివరాం సుబ్బయ్య కాలనీలోని ప్రచార భాగంలో పర్యటించారు. అక్కడ ప్రజలు చాలా దీన స్థితిలో జీవనం కొనసాగిస్తున్నారని తెలుసుకున్న జై భారత్ నేషనల్ పార్టీ తెలంగాణ యువజన అధ్యక్షుడు సిద్దు వారి సమస్యలను పరిష్కారం కోసం అన్ని విధాలా అండగా ఉంటామన్నారు.



ప్రచారం చేస్తున్న దృశ్యం

ఇంటింటి ప్రచారం


ప్రజాశక్తి-కావలి: నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ గెలుపు కోసం వారి సతీమణి పసుపులేటి సుగుణమ్మ గురువారం 32వ వార్డ్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. వచ్చే ఎన్నికల్లో పసుపులేటి సుధాకర్‌ని ఆదరించాలని, మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు.



మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు బీద

అభివృద్ధికి సహకరిస్తాం

ప్రజాశక్తి-కావలి: స్థానిక విట్స్ ఇంజినీరింగ్ కాలేజీ వద్ద ఉన్న మున్సిపల్ మినీ స్టేడియంలో ఎంపి రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్ రావు స్టేడియం ట్రాక్‌లో వాకింగ్ చేస్తూ అందర్నీ మైమరిపిం చారు. ప్రతి ఒక్కరినీ చిరునవ్వుతో పలకరిస్తూ విద్యార్థులతో ముచ్చటించారు..ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్ రావు మాట్లాడుతూ కావలి నియోజక వర్గం సంబంధించి నాలుగు ప్రత్యేక కార్యక్ర మాలకి శ్రీకారం చుట్టడం, మేనిఫెస్టోలో పెట్టామన్నారు. గతప్రభుత్వ హయాంలో అర్ధాంతరంగా ఆగి పోయిన దగదర్తి ఎయిర్ పోర్ట్, ముసునూరు నుంచి ఉదయగిరి రోడ్డుకి బైపాస్ రోడ్, కావలి రైల్వే స్టేషన్లో లిఫ్ట్ సౌకర్యం, ఆధునికీకరణ, బిట్రగుంట రైల్వే స్టేషన్ లో పనులు రాబోయే వైసిపి ప్రభుత్వంలో తప్పకుండా వాటిని పూర్తిచేసి, కావలి అభివృద్ధికి తమ వంతు తోడ్పడుతామన్నారు. అయన వెంట నాయకులు గాదం శెట్టి వేణు గోపాల్, నగళ్ల శ్రీనివాస్ కిరణ్, షేక్. చెన్నయ్య, చెనికల ప్రసాద్, వాకర్లు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న దృశ్యం

అభివృద్ధి చేసి చూపిస్తా

ప్రజాశక్తి-ఉదయగిరి

ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని ఉమ్మడి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు.గురువారం స్థానిక పి. చెంచల బాబు యాదవ్ గెస్ట్ హౌస్ ప్రాంగణంలో మండలం నాయకులు కార్యకర్తల ఆత్మీయ సమావేశం పరిచయ కార్యక్రమాన్ని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్ను బోయిన చెంచల బాబు యాదవ్ ఆధ్వర్యంలో మండల కన్వీనర్ బయన్న అధ్యక్షతన ప్రారంభించారు.కాకర్ల సురేష్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ఇక్కడ పాతుకుపోయిన మేకపాటి కుటుంబం ఈ ప్రాంత ప్రజలను మభ్యపెట్టి రాజకీయం చేస్తున్నారని అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు. తాగు సాగునీరు తీసుకొస్తామని చెప్పి రాజకీయాలు చేస్తున్నారు తప్ప ఆచరణ శూన్యమన్నారు. ఇక్కడ ఎన్నారైలే కాదు ఎన్ఆర్‌యు లు కూడా ఉన్నారన్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి, మైనార్టీ నాయకులు రియాజ్, మాజీ జెడ్పిటిసి కలివేల జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే సరుకులు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని తెల్ల రేషన్ లబ్ధిదారులకు ఇంటి వద్దకే సరుకులు అందించాలని తహశీల్దార్ నరసింహారావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో డీలర్లు సమయపాలన పాటించాలన్నారు. లబ్ధిదారులకు ఒకటి నుంచి 16వ తేదీ లోపల సరుకులు అందజేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ గిరీష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో సమావేశం

ప్రజాశక్తి-అనంతసాగరం

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 85 సంవత్సరాలు దాటిన వద్దులు, వికలాంగులకు ఇంటి వద్దకే ఎన్నికల అధికారులు వచ్చి వారి చేత ఓటు వేసేందుకు అవకాశం కల్పించినట్లు తహశీల్దార్ నరసింహారావు పేర్కొన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గురువారం బూత్ లెవెల్ అధికారులతో సమీక్ష సమావేశం తహశీల్దార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 85 సంవత్సరాలు దాటిన, వికలాంగులను గుర్తించాలని బూతు లెవల్ అధికారులకు ఆయన సూచించారు. ఓటర్ల జాబితాలో పేర్లు చేర్చుకోవడానికి, ఒక చోట నుంచి మరోచోటుకు ఓటు బదిలీ చేసే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ గిరీష్, ఆర్ఐ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో 'సంకల్ప యాత్ర'

ప్రజాశక్తి-ఉదయగిరి

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి చేపట్టిన విజయ సంకల్ప యాత్రలో మహిళలు అపూర్వ ఆదరణ ఆశీర్వాదాలు వెల్లువెత్తాయి. గురువారం స్థానిక పట్టణంలో చేపట్టిన విజయ సంకల్ప యాత్ర గడపగడపలో మహిళలు ఆయనకు అపూర్వ ఆదరణ ఆశీర్వాదాలు అందించారు.కార్యక్రమంలో మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి, అక్కి భాస్కర్ రెడ్డి, సర్పంచులు కల్లూరు వెంకటేశ్వర రెడ్డి, గౌస్ మొహిద్దీన్, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి సమక్షంలో ఆత్మకూరు మున్సిపాలిటీలోని పలువార్డులకు చెందిన నాయకులు వైసిపిలో చేరారు. గురువారం ఆత్మకూరులోని ఎమ్మెల్యే మేకపాటి క్యాంపు కార్యాలయంలో పట్టణ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. వీరికి ఎమ్మెల్యే మేకపాటి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

కేంద్ర బలగాల కవాతు

ప్రజాశక్తి-అల్లూరు

కావలి నియోజక వర్గం అల్లూరు మండలంలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహణకు పోలీస్ శాఖ సిబ్బంది మండలంలో అల్లూరు, సింగపేట, ఇసుకపల్లి ప్రాంతాలలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ప్రజలు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.

పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటారని ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దన్నారు. ప్రతి ఒక్కరికీ రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు వారిదేనని తెలియజేశారు.


మాట్లాడుతున్న నేతలు

టిడిపి నేతల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ : జనసేన నేతలతో టిడిపి నేతలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పొంగూరు నారాయణ,టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర గురువారం జనసేన పార్టీ కార్యాల యంలోఆ ఆ పార్టీ నేతలతో ఆత్మీయ భేటీ జరిపారు. జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి, నగరా ధ్యక్షుడు సుజయ్ బాబు వారిని సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. జిల్లా రాజకీయాలు, రానున్న ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలనే అంశంపై చర్చించారు.



'విఎస్‌యు'లో ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమం

ప్రజాశక్తి - వెంకటాచలం :మండలంలోని కాకుటూరు వద్దనున్న విక్రమ సింహపురి యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వరంలో నాలుగో రోజైన గురువారం స్పెషల్ క్యాంప్ నిర్వహించారు. చెట్లు పెంపకం, వాటి పరిరక్షణ పార్కులు, తోటలు ఎలా సృష్టించాలో అనే వాటిపై అవగాహన కల్పించారు. అనంతరం పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి గ్రామాల్లో వీధులు శుభ్రం చేశారు. కోఆర్డినేటర్ డాక్టర్ అల్లం ఉదయ్ శంకర్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె విద్యా ప్రభాకర్, డాక్టర్ ఏ ప్రవీణ్ కుమార్ ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు ఉన్నారు.

అలసత్వం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని అల్లంపాడు సచివాలయన్ని ఎంపీడీఓ మనోహర్ రాజు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో సిబ్బంది ఎవరు లేకపోవడంతో అటెండెన్స్ రిజిస్ట్రార్లో సిబ్బంది గైర్హాజరుపై గ్రీన్ ఇంకుతో కంప్లైంట్ రాసిసిబ్బందికి మెమో జారీ చేశారు.ఎంపీడీఓ సచివాలయాల తనిఖీతో సిబ్బంది ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. సచివాలయ సిబ్బంది విధులు పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

'చేయూత' అందేనా..!

ప్రజాశక్తి-కావలి: జగనన్నా" కరెంటు పోయినప్పుడు "చేయూత" పథకం బటన్ నొక్కడం న్యాయమా? అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ప్రశ్నించారు. గురువారం పట్టణంలోని జర్నలిస్టుక్లబ్‌లో అయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల అన్ని పథకాలకు బటన్ నొక్కడంతోపాటు దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల మహిళలకు 45 నుంచి 60 సంవత్సరాల వరకు ఉన్న వారికి 18వేల రూపాయలు సంవత్సరానికి ఇస్తామని చెప్పి మూడు సంవత్సరాలు ఇచ్చారన్నారు. ఆ మూడు సంవత్సరాలు కూడా దాదాపు 3/4 శాతం బ్యాంకుల వారు జమ చేసుకున్నారని పేర్కొన్నారు. ఇప్పుడు బడుగువర్గాల మహిళలకు చేయూత పథకానికి నొక్కినా బటన్ కరెంటు లేనప్పుడు నొక్కినట్లు ఉందని తెలిపారు. ఏ ఒక్కరికీ కూడా చేయూత డబ్బులు పడలేదని తెలిపారు. ఇంత మోసం చేయడం తగునా పేర్కొన్నారు. జిల్లాలో 3లక్షల 20వేల మంది బడు గువర్గాల మహిళలకు నోట్లో మట్టి కొట్టారని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి.లకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే విద్యా దీవెన, వసతి దీవెన పథకాల డబ్బులు కూడా పడలేదని తెలిపారు. ఇలా పడక పోవడం వల్ల విద్యార్థులు తల్లిదండ్రులు సొంత డబ్బులు కట్టకుంటే పరీక్షలు రాయనివ్వమని యాజమాన్యం చెబు తుందని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి. నిధులు కూడా హాస్టళ్లకు ఇవ్వకపోవడం వల్ల ప్రొఫెషనల్ కోర్సులు చదివే వారికి మరీ ఘోరంగా అన్యాయం జరుగు తోందన్నారు. గవర్నమెంటు సీటు ఇచ్చి నప్పటికీ స్కాలర్‌షిప్, రాకఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇంటి కాగితాలు కుదవ పెట్టి ప్రయివేటు బ్యాంకుల వద్ద డబ్బులు తీసు కుని ఆ ఇళ్లకు తాళాలు వేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

కాబట్టి ఉత్తుత్తి బటన్లు కరెంటు లేనప్పుడు నొక్క వద్దని తెలిపారు. ఇప్పుడు నొక్కిన బటన్ చాలా మోసపూరితంగా ఉందన్నారు. కాబట్టి ఇలా మోసం -చేయడం తగదన్నారు. ఎక్కడైనా అప్పుతెచ్చి ఇవ్వాలని కోరుతు న్నామని తెలిపారు. కార్యక్రమంలో జెడ్డా వాసు, చలంచర్ల లక్ష్మయ్య, జరుగుమల్లి విజయరత్నం, లక్ష్మినర్సు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

పోలింగ్ కేంద్రాలలో పరిశీలన

ప్రజాశక్తి -వెంకటాచలం : మండలంలోని తిక్కవరపాడు, అనికేపల్లి, కంటేపల్లి తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను గురువారం తహశీల్దార్ పూర్ణచంద్రరావు పరి శీలించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, గాలి, వెలుతురు, తాగునీటి, వసతి తదితర అన్ని సదుపాయాల గురించి వీఆర్ వోలు, బిఎల్ఒలతో ఆయన చర్చించారు. పోలింగ్ కేంద్రాలను ఇప్పటినుంచి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

వృథాగా నీరు..

ప్రజాశక్తి-వరికుంటపాడు

అసలే వేసవికాలం ఆపై తాగునీటి ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఏర్పడింది. ఎండలు మండ పడుతు న్నాయి. వృథాగా పోతున్న నీటిపై అడ్డుకట్ట వేయకుంటే భవిష్యత్తులో తాగునీటి ఇబ్బందులు తలెత్తే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఎన్నో ఏళ్లుగా పైపులకు మరమ్మ తులకు నోచుకోకపోవడంతో విలువైన తాగు నీరంతా వృథాగా పోతుంది. ఈ తతంగమంతా మండలంలోని పెదిరెడ్డిపల్లి లో ప్రత్యక్షంగా కని పిస్తుంది. పెద్దిరెడ్డిపల్లిలోని తోటల చెరువుపల్లి, పామూరుకు వెళ్లే దారిలో పైపులైను లీకు అయి నీరు అంతా వథాగా పోతుంది. పాఠశాల సమీపంలోని కూడలిలో మరొకచోట ఇదే పరిస్థితి నెలకొంది. ప్రధాన వీధిలో కూడా వీధులన్నీ బురదమయం అవుతున్నాయి. అంతేకాకుండా ఈ విలువైన నీరు వథాగా పోకుం డడమే కాకుండా రోడ్లన్నీ బురదమయమై పాదా చారులు, ద్విచక్ర వాహనదారులు జారి పడిపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైప్ లైన్లకు మరమ్మతులు చేపట్టి నీరు వథాగా పోకుండా అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.


నీరు వృథాగా పోతున్న దృశ్యం

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ : నెల్లూరు రూరల్ పరిధిలో వైసిపి నుంచి టిడిపిలోకి వలసలు జోరందుకున్నాయి. నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీరెడ్డి , టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో వివిధ డివిజన్ ల నుంచి నేతలు టిడిపిలో చేరారు. బుధవారం 17వ డివిజన్, గుండ్లపాలెం కు చెందిన వైసీపీ నేత దుగ్గన సుధాకర్ యాదవ్ మిత్రు బృందం, వివిధ డివిజన్ల నేతలు నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు.

ప్రజాశక్తి-కందుకూరు : ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని భట్టిసోమయ్య పాలెం గ్రామంలో అనేకమంది వైసీపీకి టాటా చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరారు. కందుకూరు నియోజకవర్గ టిడిపి-జనసేన-బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పసుపు కండవాలు గురువారం కప్పుకున్నారు. గ్రామకాపు వాయిల మస్తాన్, కాటం రవి ఆధ్వర్యంలో పంచాయితీ 10వ వార్డు సభ్యుడు కాటం శ్రీను, బాబురావు, పోలయ్య, పార్వతయ్య, కళ్యాణ్, ఆంజనేయులు, బ్రహ్మంగారి శివ, చిన్నంగారి పార్ధన్ రావు, ప్రళయకావేరి గోపాల్, పార్వతయ్య, యానాది, చిన్నపోలయ్య, కుమారి రాము, వాయిల గణేష్, శ్రీను, రమేష్, ఇంకా పలు కుటుంబాలు వారు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు వారందరికీ ఆత్మీయ స్వాగతం పలుకుతూ, రాబోయే మన ప్రభుత్వంలో భట్టిసోమయ్యపాలెం గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా కషి చేస్తానని, గ్రామస్తులకు అన్నివేళలా అండగా ఉండి కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కరేడు గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నా ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ పోలుబోయిన శ్రీనివాసులు, నాయకులు కాటం శ్రీను, మెట్ట శ్రీనివాసరెడ్డి, బాలమురళి, జయరాం, కోటయ్య, జాలమ్మ, శ్రీధర్, పోలిశెట్టి, కత్తి వెంకటేశ్వర్లు, శ్రీను, రామారావు, పున్నేపల్లి శ్రీను, తేజ ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.


ఉలవపాడు మండలంలో..


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

క్షయ వ్యాధి నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక ఆర్‌ఎస్‌ఆర్ హైస్కూల్ ఆవరణంలో విద్యార్థులకు క్షయ వ్యాధి, లక్షణాలు, నివారణ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం తడికల బజార్ ప్రాంతంలోని రైతుబజార్ పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు మిజ్‌బా సుల్తానా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా అడిషనల్ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టరు ఖాదర్‌వలి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఈ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్‌ఎస్‌ఆర్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, కిసాన్‌నగర్, రైతు బజార్ అర్బన్ హెల్త్ సెంటర్ ఆశాలు, ఏఎన్ఎంలు, టిబి కంట్రోల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పోషకాహారంపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు :అంగన్‌వాడీ కేంద్రాలను సంపూర్ణ పోషక కేంద్రాలుగా కందుకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ శర్మిష్ట అభివర్ణించారు. మండలంలోని మాచవరంలోని అంగన్‌వాడీ సెంటర్ -3 లో గురువారం జరిగిన పోషణ్ పక్వాడ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టి కాహారం అందించాలన్నలక్ష్యంతో అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తాయని తెలిపారు.



మైనారిటీల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి-కందుకూరు

మైనారిటీల సంక్షేమానికి సిఎం జగన్మోహన్‌రెడ్డి కృషి చేశారని ఎంఎల్ఎ బుర్రా మధుసూదన్ యాదవ్, పేర్కొన్నారు. గురువారం ఆయన స్థానిక 4వ సచివాలయం పరిధిలో ఉన్న 6వ వార్డు కోటకట్ట రోడ్డు లో బుర్రా మధుసూదన్ యాదవ్ దంపతులు ఇంటి ఇంటికి వెళ్ళి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ రాష్ట్ర నాయకులు గణేషం గంగిరెడ్డి జిల్లా నాయకులు డిసిహెచ్ మాలకొండయ్య రేణమాల అయ్యన్న సచివాలయం కన్వీనర్లు షేక్ షాహుల్ హమీద్, సయ్యద్ నషీర్, తలపనేని గోపి, సయ్యద్ నయీం బాషా, పి.వెంకట రమణయ్య, తలారి ప్రసన్న కుమారి, షేక్ రహీం, కందగడ్ల వెంకటేశ్వర్లు ,షేక్ హారూన్ ,రేణమాల మహేష్, జంగిలి యేసోబు, ఉచ్చులూరి రవీంద్ర, తొడల ఆదాము, పల్నాటి చెన్నయ్య , మొగల్ ఖాలేషా బేగ్, షేక్ అన్వర్ బాషా, సయ్యద్ అబ్దుల్ రజాక్, షేక్ జానీ బాషా, షేక్ గౌస్, షేక్ మతీనా,ఈశ్వరమ్మ, కామాక్షి నాయుడు, దేవరకొండ ఆదిలక్ష్మి, ధరణీ, రేఖ, లక్ష్మి కాంతం,సరళ, మస్తానమ్మ, శ్రీరామ కుమార్ స్వామి ఆలూరి సుందర రావు తదితరులు పాల్గొన్నారు.